## క్లుప్తంగా

### ఒంటికాలిపై నిల్చొని నిరసన

**నిర్మల్‌రూరల్:** తమను రెగ్యులరైజ్ చేయాలని సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆదివారం జిల్లా కేంద్రంలోని దీక్ష శిబిరం ఎదుట ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలిపారు. వీరికి టీటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు మద్దతు ప్రకటించారు.

### కురుమ సంఘం కార్యవర్గం

**భైంసాటౌన్:** భైంసా పట్టణ కురుమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం సమక్షంలో పట్టణ అధ్యక్షుడిగా నిమ్మ రమేశ్, ఉపాధ్యక్షులుగా భోడికేవార్ శంకర్, కరెకర్ గురుచరణ్, ప్రధాన కార్యదర్శిగా గార్కే విఠల్, సంయుక్త కార్యదర్శిగా హెగ్డే విఠల్, సహాయ కార్యదర్శులుగా మల్లేశ్, సాయినాథ్, కోశాధికారిగా హెగ్డే గంగాప్రసాద్, సలహాదారులు, సభ్యులను ఎన్నుకున్నారు. లింగన్న, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

### ఆటలతో మానసికోల్లాసం

**భైంసాటౌన్:** ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటామని భైంసా కోర్టు న్యాయమూర్తి దేవేంద్రబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్డి(బి) బైపాస్‌రోడ్డులో కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు నిర్వహించారు. జడ్జి బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు. విజేతలకు బహుమతి అందిస్తామని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘువీర్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా ఉత్సవాలు



సేవాలాల్‌తండాలో బుట్టలతో చిన్నారులు

**లోకేశ్వరం:** మండలంలోని సేవాలాల్ తండాలో ఆదివారం తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ మందిరంలో పూజలు చేశారు. అనంతరం నృత్యాలు చేసి సందడిగా గడిపారు. సర్పంచ్ యశోద బాయి, కారోబార్ దాస్‌రావు, ఉత్తం, ఈరలాల్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.
**నర్సాపూర్(జి):** మండలంలోని అంజనీతండాలో తీజ్ ఉత్సవాలు జరుపుకొన్నారు. యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన గోధుమ బుట్టలతో నృత్యాలు చేశారు.

### 'విజయ' విద్యార్థుల ప్రతిభ

**నిర్మల్‌టౌన్:** హైదరాబాద్‌లో సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పరీక్షలో పట్టణంలోని విజయ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 40 మంది విద్యార్థులు 10 లోపు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు బ్రహ్మశ్రీ నాగపాణి శర్మ మెమొంటో, నగదు అందజేశారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్ ఆచార్య, ఎమ్మెల్సీ వాణిదేవి, నిర్మల్ పట్టణ ట్రస్మా అధ్యక్షుడు శ్రీ చంద్రగౌడ్, శ్రీనివాస్, రవికుమార్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### అ'పూర్వ' సమ్మేళనం

**కడెం:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి మిత్రులు ఆదివారం అపూర్వ సమ్మేళనం పేరిట కడెం హరిత రిసార్ట్స్‌లో కలుసుకున్నారు. జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. రైలు ప్రమాదంలో గాయపడి దీనస్థితిలో ఉన్న తోటి మిత్రుడు ఎండీ జియావొద్దీన్‌కు అండగా నిలిచారు. బాధితుడు మండల కేంద్రంలో పాన్ టేలా ఏర్పాటు చేసుకునేలా రూ.50వేలు సేకరించారు.

### సమ్మెకు మద్దతు

**తానూరు:** అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు రామారావ్ పటేల్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం రోడ్డుపై నే అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. శివాజీ పటేల్, చక్రధర్ పటేల్, లక్ష్మణ్‌రెడ్డి, సోమ్‌నాథ్, సర్పంచ్ సత్యనారాయణ్ పటేల్ తదితరులు ఉన్నారు.

### ప్రశాంతంగా జరుపుకోవాలి

**లక్ష్మణచాంద:** మండల ప్రజలు వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలంలో వినాయక ప్రతిమలు ఏర్పాటు చేస్తున్న మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. ఇప్పటికే ముగ్గురు డీజేల యజమానులను మెజిస్ట్రేట్ ఎదుట బైండోవర్ చేశామని పేర్కొన్నారు.

### జాన్సన్‌నాయక్ పర్యటన

**ఖానాపూర్:** మండలంలోని ఎర్వచింతల్, కోలాంగూడ పంచాయతీల్లో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీపీ మోహిద్, సర్పంచ్‌లు గోపాల్, గంగామణి, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్ తదితరులు ఉన్నారు.

# ఊరూరా విమోచన దినోత్సవం

- అమరవీరులకు నివాళులర్పించిన బీజేపీ నాయకులు



భైంసా ఎస్ఎస్ ఫ్యాక్టరీలో నేతల జెండా వందనం



లోకేశ్వరం: కిష్టాపూర్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

**భైంసాటౌన్:** నిజాం విముక్త అమృతోత్సవాల్లో భాగంగా ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. భైంసాలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పటేల్, దారాబ్జిలో మోహన్‌రావ్ పటేల్ జాతీయజెండా ఎగురవేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
**సారంగపూర్:** మండలంలోని జామ్, సారంగాపూర్, మలక్‌చించోలి, స్వర్ణ గ్రామాల్లో నిజాం విముక్త ఉత్సవ కమిటీ, హిందూవాహిని, బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినం నిర్వహించి జాతీయజెండా ఎగురవేశారు. కండెల రాము, విలాస్, వీరయ్య, శ్రీనివాస్, ప్రశాంత్, శివ తదితరులు ఉన్నారు.
**లక్ష్మణచాంద:** మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో బీజేపి మండలాధ్యక్షుడు పాలస గోవర్ధన్ జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షుడు నాగుల రాజ్‌కుమార్, భరత్ నారాయణ, నితీశ్, రాకేశ్, మల్లేశ్, సాయన్న, నరేశ్, శ్రావణ్ పాల్గొన్నారు.
**ఖానాపూర్:** పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు.
**నిర్మల్‌చైన్‌గేట్:** జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను పట్టణ ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఎగరవేశారు. పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రాంనాథ్ పాల్గొన్నారు.
**దస్తురాబాద్:** మండల కేంద్రంలో నిర్వహించిన విమోచన దినోత్సవంలో బీజేపీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, గంగాధర్, తిరుపతి, రాయమల్లు, సత్యంగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.
**కుంటాల:** మండలంలోని సూర్యాపూర్, పెంచికల్‌పాడ్, కల్లూర్, కుంటాలలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకున్నారు. హిందూ వాహిని రాష్ట్ర ప్రతినిధి సరికొండ శ్రీనివాస్, బీజేపీ మండల కన్వీనర్ నర్సయ్య, జిల్లా గో సేవ ప్రముఖ్ కొత్త కాపు నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణ్ గజేందర్, శివ, గజేందర్, తదితరులు పాల్గొన్నారు.
**తానూరు:** మండలంలోని ఎల్వి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రాంనాథ్, బాపురావ్, కృష్ణ, పిరాజీ, నరేశ్, భోజారాం పటేల్, గోవింద్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.
**సోన్:** మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో కుమురం భీం విగ్రహం వద్ద జాతీయజెండా ఆవిష్కరించారు. అనంతరం బలరాముడి విగ్రహం వద్ద ఆయన జయంతి నిర్వహించారు. గంగారెడ్డి, ముత్యంరెడ్డి, సాయిరెడ్డి, రమేశ్, ముత్యం, లింగన్న, కృష్ణ పాల్గొన్నారు.
**ముధోల్:** మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో భరతమాత, వల్లభాయిపటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
**కుభీర్:** మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం నిర్వహించారు. వైద్యనాథ్, రెడిశెట్టి నాగేశ్వర్ సేట్‌ను సన్మానించారు. తపస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జిలకరి రాజేశ్వర్, హిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షుడు అభిశేఖర్, శ్రీకాంత్, హన్మాండ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.
**లోకేశ్వరం:** మండల కేంద్రంతోపాటు కిష్టాపూర్, ధర్మోర, రాజూర, పంచగుడి, మోహళ తదితర గ్రామాల్లో విమోచన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో..



సోన్: పాక్‌పటల్లో భీం విగ్రహం వద్ద..



నిర్మల్‌లోని బీజేపీ కార్యాలయంలో..



కుభీర్ : ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

### సెల్‌ఫోన్‌కు దూరం ఉంచాలి

**కుంటాల:** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని.. వారిని సెల్‌ఫోన్, టీవీలకు దూరం ఉంచి మంచి వాతావరణం అందించడంతోపాటు నాణ్యమైన చదువు చెప్పితే ప్రయోజకులుగా ఎదుగుతారని సైకాలజిస్టు అడ్డిగ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కుంటాలలోని సృజన విద్యానిలయం పాఠశాలలో పిల్లల భవిత తల్లిదండ్రుల బాధ్యత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పిల్లల ముందు తల్లిదండ్రులు గొడవ పడకుండా కుటుంబ వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రిన్సిపాల్ గంగన్న, పోషకులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో జవాన్ మృతి

**నర్సాపూర్(జి):** మండలంలోని తురాటి గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ అత్మూరి సాయికృష్ణ (30) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. గ్రామస్తుల వివరాలివీ.. సాయికృష్ణ సీఆర్పీఎఫ్ జవాన్‌గా హైదరాబాద్‌లోని ఆర్ఏఎఫ్ యూనిట్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. సెలవుల్లో స్వగ్రామం రాగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో అతడి కాలు విరిగింది. చికిత్స పొందుతుండగా జాండీస్ బారినపడ్డాడు. కుటుంబ సభ్యులు నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

### చికిత్స పొందుతూ..

**భైంసారూరల్:** మండలంలోని మహాగాం గ్రామానికి చెందిన చింత గంగాధర్(45) చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం గంగాధర్‌కు మూడు నెలల కిందట జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. షుగర్ కారణంగా నొప్పులు తగ్గకపోవడంతో మనస్తాపం చెంది ఈనెల 12న ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# గణేశ్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు



మాట్లాడుతున్న ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్

**భైంసాటౌన్:** భైంసాలో గణేశుడి నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని.. 24 గంటలు పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లతోపాటు సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. సీసీ కమాండ్ కంట్రోల్‌రూం నుంచి నిరంతర నిఘా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు ఎస్సైలు ఉన్నారు.

# పత్రాల్లేకుండా వాహనాలు కొనొద్దు

- కార్డన్‌సెర్చ్‌లో భైంసారూరల్ సీఐ నైలు



మాట్లాడుతున్నసీఐ నైలు

**కుంటాల:** సరైన ధ్రువపత్రాల్లేకుండా వాహనాలను కొనుగోలు చేయవద్దని భైంసా రూరల్ సీఐ నైలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పాతవెంకూర్ గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించగా.. వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈసందర్భంగా నంబర్ ప్లేట్లు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం చలాన్లు చెల్లించడంతో వాహనాలను వదిలినట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సైలు హన్మాండ్లు, షరీఫ్, శ్రీకాంత్, సర్పంచ్ మగ్గిడ్డి శృతి, ఏఎస్సైలు దేవరావు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.,

# అమరవీరులకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నిర్మల్‌టౌన్:** నిజాం సైన్యంతో పోరాడి అమరులైన వీరులకు జిల్లా కేంద్రంలో నివాళులర్పించారు. స్థానిక వెయ్యి ఉరుల మర్రి వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చొప్పదండి భవాని, నాయకులు పూలమాలలు వేసి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పట్టణంలోని కురాన్నపేట్ కాలనీవాసులు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కిన్నెర రవి, రాజన్న, వెంకటరమణ, రాజశేఖర్ ప్రణీత్, సాయికృష్ణ, నితిన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల భారతి ఆధ్వర్యంలో..**

**నిర్మల్‌టౌన్:** తెలంగాణలో నిజాం పాలన విముక్తి కోసం చేసిన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకోవాలని ప్రముఖ కవి, డాక్టర్ కృష్ణంరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట అమరవీరుల స్థూపానికి 'నిర్మల భారతి' ఆధ్వర్యంలో కవులు, కళాకారులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నిర్మల భారతి సంస్థ అధ్యక్షుడు తోడిశెట్టి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకట్, కార్యదర్శులు అంబటి నారాయణ, రవికాంత్, నేరెళ్ల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో సందడి

వినాయకచవితి నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్లో సందడి నెలకొంది. వినాయక విగ్రహాల విక్రయాలు జోరందుకోగా దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఎక్కువ మంది ఇళ్లలో పూజ చేసుకునేందుకు మట్టి ప్రతిమలను కొనుగోలు చేశారు.
– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్





# వైభవంగా విశ్వకర్మ జయంతి



నిర్మల్‌లో మంత్రిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు



ఖానాపూర్‌లో వేడుకలో పాల్గొన్న నాయకులు

**ఖానాపూర్:** పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వైభవంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆ సంఘం సభ్యులు విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు చేశారు. ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించడంతో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జగన్నాథ్ చౌరస్తాలో వారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.
**సోన్:** మండలంలోని న్యూవెల్మల్ బొప్పారంలో జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు గజ్జెల గంగాధర్, రాజేందర్, అధ్యక్షుడు కృష్ణకాంత్, స్వామి, కార్యదర్శులు ప్రసాద్, విష్ణువర్ధన్, మాజీ ఎంపీపీ గంగన్న, రాంరెడ్డి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.
**లక్ష్మణచాంద:** మండలంలోని చామన్‌పెల్లిలో భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి విశ్వకర్మ యూత్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. విశ్వకర్మ యోజన పథకం ప్రారంభించినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాది కొమ్మోజి రమణ, యూత్ సభ్యులు బ్రహ్మయ్య, గంగాధర్, సాయిరాం, నగేశ్, స్వామి, నరేష్, తిరుమలేష్ పాల్గొన్నారు.
**దస్తురాబాద్:** మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణులు తమ సంఘం భవనంలో పనిముట్లకు పూజలు చేశారు. ప్రధాన కూడలి వద్ద ర్యాలీ తీసి విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. బక్కన్న, గంగాధర్, సత్యనారాయణ, సత్తన్న పాల్గొన్నారు.
**కడెం:** మండల కేంద్రంలోని రామాలయంలో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. వెంకటేశం, సదానందం, వేణు, రమేశ్, సత్యం, నాగరాజు, తదితరులు ఉన్నారు.
**నిర్మల్‌టౌన్:** జిల్లా కేంద్రంలోని సోఫినగర్ విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ ఆలయ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 800పైగా ఆలయాలను నిర్మించినట్లు పేర్కొన్నారు.
కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘం, భక్తులు పాల్గొన్నారు.
**లోకేశ్వరం:** మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. వివిధ గ్రామాల స్వర్ణకారులు అభిషేకం, అష్టోత్తర పూజ చేశారు. ఆ సంఘం మండలాధ్యక్షుడు దినేశ్, వెంకటేశ్, రవి, శ్రీకాంత్ ఉన్నారు.

**మహేశ్వర్‌రెడ్డి పూజలు..**

**నిర్మల్‌చైన్‌గేట్:** పట్టణంలోని సోఫీనగర్ కాలనీ విశ్వబ్రాహ్మణ ఆలయంలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, శ్రీ రామోజీ నరేశ్, రాకేశ్ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**నేడు ప్రతిమలు పంపిణీ**

**ముధోల్:** ప్రకృతి పరిరక్షణకు సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు సర్పంచ్ రాజేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్‌బీఐ బ్యాంక్ పక్కనున్న సావిత్రిబాయి పూలే మహిళా సంఘ భవనం వద్ద ఉదయం 8 గంటలకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

**పేకాట స్థావరంపై దాడి**

**కుంటాల:** మండలంలోని విఠాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం రాత్రి దాడి చేసినట్లు ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

**రక్తదాన శిబిరం**

**తానూరు:** మండలంలోని ఝరి(బి) గ్రామంలో భైంసా ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా తొమ్మిది మంది రక్తదానం చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉత్తం బాలేరావ్, నాయకులు కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

**ఖానాపూర్ ఎస్సైగా లింబాద్రి**

**ఖానాపూర్:** నిర్మల్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న జి.లింబాద్రి ఖానాపూర్‌కు బదిలీ అయ్యారు. ఖానాపూర్ ఎస్సైగా పని చేస్తున్న ఆర్.శంకర్ శనివారం నిర్మల్ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీస్‌శాఖ అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు.

**నియామకం**

**నిర్మల్‌టౌన్:** ఆమ్ ఆద్మీ పార్టీ పట్టణ యూత్ వింగ్ కోఆర్డినేటర్‌గా షేక్ సల్మాన్‌ను నియమించారు. ఆదివారం నిర్మల్ లోని పార్టీ కార్యాలయంలో జిల్లా కన్వీనర్ హైదర్ నియామక పత్రం అందజేశారు.

**బీజేపీలో పలువురి చేరిక**

**లక్ష్మణచాంద:** మండలంలోని చింతల్‌చాంద గ్రామస్తులు పలువురు ఆదివారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రావుల రాంనాథ్, అయిండ్ల భూపాల్‌రెడ్డి, గంగన్న, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విగ్రహావిష్కరణ**

**భైంసాటౌన్:** పట్టణంలోని జయశంకర్ కాలనీలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డా ముష్కం రామకృష్ణాగౌడ్, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీవాసులు, జయశంకర్ విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.


# ప్రధాని జన్మదిన వేడుకలు



భైంసాలో బస్టాండ్ వద్ద అన్నదానం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి

**భైంసాటౌన్:** పట్టణంలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు పి.రమాదేవి ఆధ్వర్యంలో స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో యాగం, పూజలు చేశారు. బస్టాండ్ వద్ద అన్నదానం చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావ్ పటేల్ ఆధ్వర్యంలో వివేకానంద ఆవాసంలో విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. భోస్లే మోహన్‌రావ్ పటేల్ ఆధ్వర్యంలో చెరువుకట్ట మహదేవ్ ఆలయంలో పూజలు చేశారు.
**నర్సాపూర్(జి):** మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. బర్కుంట నరేందర్, సవీన్, రాజు, మహేశ్, రవి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.
**కుంటాల:** మండలంలోని కల్లూర్, ఓలా, లింబా(కె), పెంచికల్‌పాడ్, ఓలా, కుంటాల గ్రామాల్లో ఆదివారం ప్రధాని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాని ఆయురారోగ్యాలతో ఉండాలని కుంటాల గజ్జలమ్మ ఆలయంలో బీజేపీ నేతలు పూజలు నిర్వహించారు. బీజేపీ మండల కన్వీనర్ నర్సయ్య, ఎంపీటీసీ కట్ట రవి, శివ, లక్ష్మణ్ పటేల్, గజేందర్, సత్తయ్య పాల్గొన్నారు.
**నిర్మల్‌చైన్‌గేట్:** ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మహేశ్వర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. వారి వెంట పలువురు నాయకులు ఉన్నారు.
**ముధోల్:** ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని పశుపతినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# తుక్కుగూడకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



కడెం: సభకు తరలివెళ్తున్న మండలంలోని కాంగ్రెస్ నాయకులు

**కడెం:** హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో ఆదివారం నిర్వహించిన విజయభేరి సభకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. కడెం నుంచి వెళ్లిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్ ఉన్నారు. దస్తురాబాద్ నుంచి వెళ్లిన వారిలో మల్లేశ్, వెంకటేశ్, నరేశ్, గంగాధర్, శ్రీనివాస్, రాజు తదితరులు ఉన్నారు.

**భూమిపూజ**

**కుంటాల:** మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయ ఆవరణలో బోరు మోటార్ కోసం రూ.లక్ష మంజూరు కాగా ఆదివారం జెడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి గంగామణి భూమిపూజ చేశారు. సర్పంచ్‌లు సమత, కిషన్, రాజేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.